**ఉదయం 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.30 గం॥ల వరకు**

**ఆహ్వానం :** **వి. నారాయణ మూర్తి,** మా.వి.వే, విశాఖపట్నం.

**సభానిర్వహణ :** **ఎన్. విక్రమ్,** గౌరవాధ్యక్షులు, మా.వి.వే.

**5. అంశం :** **భారతీయ లౌకికవాదం - ఒక పరిశీలన**

**వక్త :** **బి. సాంబశివరావు** మా.వి.వే.

**6. అంశం :** **మహిళలపై అమలవుతున్న హింసకు కారణాలు-పరిష్కారాలు**

**వక్త :** **పి.ఎ. దేవి,** సాంస్కృతిక కార్యకర్త

**వందన సమర్పణ :** **వై. రాజా అశోక్,** మా.వి.వే., విజయవాడ

**యస్. నాగేశ్వరావు గారి "బైబిలు,-సృష్టికర్తలు-దేవుళ్లు" పుస్తకావిష్కరణ**
**పరిచయం : డి. నటరాజ్** జాయింట్ రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం

**మధ్యాహ్నం 2.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు**

**ఆహ్వానం :** **వి.వి.ఎన్. మూర్తి,** మా.వి.వే, నెల్లూరు.

**సభానిర్వహణ :** **ఎ. మునీందర్ రాజు,** సహాయకార్యదర్శి, మా.వి.వే.

**7. అంశం :** **మత రహిత జీవన విధానం-ప్రయోజనాలు**

**వక్త :** **డాక్టర్ విజయం,** నాస్తికకేంద్రం.

**8. అంశం :** **భావప్రకటనా స్వేచ్ఛకు ఎదురయ్యే సవాళ్ళు -పరిష్కారాలు**

**వక్త :** **దివికుమార్,** జనసాహితీ సాంస్కృతిక సమాఖ్య.

**9. అంశం :** **రాష్ట్రనూతన కార్యవర్గ పరిచయం-భవిష్యత్ కార్యాచరణ**

**నిర్వహణ :** **బి. సాంబశివరావు**

**వందన సమర్పణ :** **యం. జ్ఞానేశు,** మా.వి.వే., కృష్ణా జిల్లా.

**గమనిక :**

- *తొలిరోజు ప్రారంభసభ సమయానికే అందరూ తప్పక రావల్సిందిగా విజ్ఞప్తి.*
- *భోజన, వసతి సౌకర్యాలున్నాయి. వసతి పరిమితం కనుక, ముందుగా రిజర్వు చేయించుకోవాలి.*
- *సభల నిర్వహణకు వ్యక్తిగత కనీస విరాళం : రూ.200/-*
- *అభ్యుదయ సాహిత్య విక్రయం ఉంటుంది.*

**అన్ని వివరాలకు**

**వై. రాజా అశోక్,** (09490717177) **Email ID: mvvedika@gmail.com**

# మానవ వికాస వేదిక, ఆంధ్రప్రదేశ్

## ప్రథమ రాష్ట్ర మహాసభలు

## ఆహ్వానం

**సమయం: 2015 అక్టోబర్, 24, 25 తేదీలు**
**స్థలం: విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ హాల్,**
**సివిల్ కోర్టుల ఎదుట, గవర్నర్‌పేట, విజయవాడ**

*మిత్రులారా!*

తెలుగు ప్రజానీకంలో మానవవాద చైతన్యాన్ని పెంచటం కోసం, 2004, సెప్టెంబర్ 12 వ తేదీన, అప్పటి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో మానవ వికాస వేదిక (మా.వి.వే.) ఆవిర్భవించింది. కులనిర్మూలన, మతంలేని జీవనం, మానవీయ విలువలు, మహిళాసాధికారత, మానవహక్కుల పరిరక్షణ, లౌకిక ప్రజాస్వామ్య రాజనీతి, శాస్త్రీయ దృక్పథ ప్రచారం, ప్రకృతి సమతుల్యత అనే అంశాలను ప్రజల్లో ప్రచారం చేస్తూ, భావ వికాసం కోసం మా.వి.వే. కృషి చేస్తూ వస్తోంది.

మనిషిని కేంద్రంగా చేసి వ్యక్తిగత / సామాజిక అభివృద్ధిని సాధించే కార్యాచరణను మానవవాదం కోరుతుంది. "మానవుడే అన్నింటికీ ప్రమాణం" అనేది దాని మూలసూత్రం. మనిషి అభివృద్ధిని అడ్డుకునే సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలను గుర్తింపచేస్తూ వాటివల్ల జనజీవనానికి ఎదురయ్యే సవాళ్లను, వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన జ్ఞానాన్ని, చైతన్యాన్ని మా.వి.వే. ప్రచారం చేస్తుంది. జనం మెదళ్లలో తిష్టవేసివున్న అభ్యుదయ వ్యతిరేక భావాలను తొలగించి, వైజ్ఞానిక స్పృహను, మానసిక వికాసాన్ని పెంపొందిస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(a)(h) నిర్దేశిస్తున్న "శాస్త్రీయ స్పృహను, మానవవాదాన్ని, పరిశీలనాతత్వాన్ని, సంస్కరణను పెంపొందించడం" మా.వి.వే. ప్రధాన విధి.

ఏ ప్రాంత వాసులకైనా ఒక సంస్కృతి వుంటుంది. మత భావనలు పెనవేసినపుడు ఆ ప్రజల సాంస్కృతిక ప్రగతి ప్రశ్నార్థకమవుతుంది. జ్ఞానానికి ఉండాల్సిన ఉన్నత స్థానాన్ని మౌఢ్యం ఆక్రమించుకున్నపుడు, మనిషిలోని మానవీయత తగ్గి మూఢత్వమే పెత్తనం చేస్తుంది. క్రమంగా, ప్రజా సంక్షేమం కోసం పని చేయాల్సిన అన్ని ప్రభుత్వ సంస్థలు, పాలనాయంత్రాంగం, ప్రభుత్వాధినేతలు, అధికారులు కూడా మూఢనమ్మకాలు, మూఢాచారాలతో ప్రభావితమవుతారు. న్యాయవ్యవస్థసైతం ఒక్కోసారి వాటి ప్రభావానికి లోబడవచ్చు. ఇదంతా ఏ స్థాయిలో జరిగితే ఆ స్థాయిలో ప్రజాస్వామిక విలువలయిన స్వేచ్ఛ, సమానత, సహోదరత, న్యాయసమత తగ్గిపోతుంటాయి. ఆ విలువల తగ్గుదలతో, చరిత్రలో గతించి పోయిన మధ్యయుగాలనాటి అనాగరిక, రాచరిక, నియంతృత్వ పోకడలు పుంజుకొని కులస్వామ్యం, ధనస్వామ్యం, పాలనాపగ్గాలు చేపడుతాయి. వాటికి ఆధ్యాత్మిక విలువలు, మతాచారాలు జతపడి సామాజిక గమనాన్ని వెనక్కి మళ్లించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇలా జరగరాదని మా.వి.వే. గట్టిగా కోరుకుంటున్నది.

సమస్యలపై స్పందించటం, సంస్కరణలను ఆహ్వానించటం తెలుగువారి స్వభావం. మూడువేల ఏళ్ళక్రితం, ప్రజానీకాన్ని సాంస్కృతికంగా వంచింపజూచిన, వైదిక భావజాలంపై తిరగబడిన చార్వాక, బౌద్ధ, జైనాది సిద్ధాంత ప్రచారాలను ఆనాడే తెలుగు ప్రజ ఆదరించింది. శంకర, రామానుజాది